## డా.గంగాసాగర్‌కు సన్మానం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మే 29 :** మెట్ పల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఇటీవలే ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్ గా నియమితులైన ఐఎంఏ మెట్ పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ గారిని మత్స్య పారిశ్రామిక పట్టణ చైర్మన్ పర్రె శంకర్ పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు సంఘ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన వైద్య సేవలకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక పట్టణ చైర్మన్ పర్రె శంకర్, గంగపుత్ర సంఘ అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య, ఆర్మూర్ నరేందర్ ,ఆర్మూర్ రాజేష్, కుడుముల సాయన్న, సెక్రెటరీ ఆర్మూర్ గంగన్న, క్యాషియర్ మగ్గిడి సురేష్ ,పర్మి నరసయ్య, పారి పెల్లి రమేష్, ఆర్మూర్ రంజిత్, పారీపల్లి కిషన్, మాన్కాల పోచయ్య, పారిపెల్లి గంగాధర్ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ - తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ పెద్దపల్లిలో హాల్ట్

**మొదటి పేజీ తరువాయి...**మేనేజర్ అధికారికంగా తెలియజేశారు. పెద్దపల్లి బైపాస్ లైన్ పనులు కొనసాగుతున్నా కూడా ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమైన విషయం.ఇది పెద్దపల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది.రైల్వే అధికారులకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజల అవసరాల కోసం నేను ఎప్పటికప్పుడు పని చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాను అని గడ్డం వంశీకృష్ణ అన్నారు.

## సంక్షేమ ఫలాలు అందించడంలో తెలంగాణ దేశానికే ఆదర్శం



**మొదటి పేజీ తరువాయి...** నిలిచిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతు రుణమాఫీ చేయాలని ఆలోచన కూడా చేయకపోవడం బిజెపి రైతు వ్యతిరేక ధోరణికి నిదర్శనమని, బిజెపి రైతులకు రుణమాఫీ చేయకుండా వ్యాపారవేత్తలైన అంబానీ, ఆదానీల రుణాలను మాఫీ చేస్తుందన్నారు. ప్రతిపక్షం అంటే బట్ట కాల్చి మీద వేయడం కాదని, ప్రతిపక్షాలు ప్రశ్నాలను లేవనెత్తి నిర్మాణత్మకంగా వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామంటే బిఆర్ఎస్ ఎద్దేవా చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిందని, నిరుపేదలకు అండగా నిలిచేలా గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకాలకు మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ రూ.500 అందిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకు వెళ్లకుండా రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు రేషన్కార్డులు అందిస్తుందని, గతంలో పంపిణీ చేసిన దొడ్డు రకం బియ్యం ప్రజలు ఉపయోగించడం లేదని, రేషన్కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాల్ రూ.500 పెంచాల్సిది పోయి కేవలం రూ.69 మాత్రమే పెంచడం దారుణమని, పప్పు దినుసులకు మద్దతు ధర రూ. 10వేలు కంటే తక్కువగా ఉంటే రైతులకు గిట్టుబాటు కాదన్నారు. యూపీఏ హాయంలో వరికి మద్దతు ధర రూ.650 ఉంటే రూ.1400లకు పెంచామని, బిజెపి పాలనలో రూ.1400 నుండి రూ.2389లకు పెరిగిందని కనీసం రెండింతలు కూడా పెరగలేదన్నారు. రైతుల పట్ల బిజెపి ప్రభుత్వం సానుకూలంగా ఉంటే జాతీయస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని సూచించారు. బిజెపి ప్రభుత్వం క్వింటాల్ వరి ధాన్యానికి కనీస రూ.69 పెంచితే బిజెపి నాయకులు సంబరాలు చేసుకోవడం ఏమిటని, క్వింటాలు రూ.500 పెంచితే తాము కూడా సంబరాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, జున్ను రాజేందర్, కల్లె పెల్లి దుర్గయ్య, రాధాకిషన్, బారీ, నేహాల్, సురేందర్, రఘువీర్ గౌడ్, భీరం రాజేష్, గుండ మధు, నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

**మొదటి పేజీ తరువాయి...** సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేసులు నమోదు చేయాలన్నారు.జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. రాబోవు బక్రీద్ సందర్భంగా జిల్లా లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు గోవుల అక్రమ రవాణా, గోవధను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా




అధికారులను ఆదేశించారు. సంతలో కొనుగోలు చేసిన పశువులకు, సంబంధిత పశు వైద్యాధికారిచే ఆరోగ్య మరియు రవాణాకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. గోవుల రవాణా జరిగే ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే సాకుతో బృందాలుగా ఏర్పడి అల్లర్లకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదుచేయాలని అదికారులను ఆదేశించారు.గతంలో నకిలీ విత్తనాలను అమ్ముతూ పట్టుబడ్డ వారి వివరాలను సేకరించాలని సూచించారు. ముఖ్యంగా గోదావరి నది పరివాహక రైతులకు నకిలీ పత్తి విత్తనాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు, వ్యవసాయ అధికారులకు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు తిరుపతి నాయక్ ,శ్రీనివాస్ లతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టడానికి మరియు వాటిని గుర్తించడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు.పెద్ధ హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో,విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి భీమ్‌రావు,డిఎస్పిలు వెంకట రమణ,రఘు చంధర్,రాములు, రంగారెడ్డి మరియు డీసీఆర్బీ,ఎస్బి, ఐటీ కోర్ ,సీసీఎస్ , ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ వేణు, సిఐలువేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి, రవి,అనిల్ కుమార్, కృష్ణ రెడ్డి, సురేష్ ఎస్ఐలు,డీసీఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలోనే వరి సాగులో తెలంగాణ నంబర్ వన్

**మొదటి పేజీ తరువాయి...** చెల్లించామని, గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయం 2023 సంవత్సరానికి 3 వేల 500 కోట్లు మాత్రమే చెల్లించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు మనం2వేల782 కోట్ల చెల్లిస్తే 2023 లో 538 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం 28 మే నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ,2023లో 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కోనుగోలు చేసిందని పేర్కొన్నారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజులలో ప్రారంభిస్తామని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.నీరు అందుబాటులో ఉండి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు.యాసంగి సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో 60లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సాగు జరగలేదన్నారు.దేశంలో వరి పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రాజెక్టులలో ఉన్న నీళ్లు సమర్థవంతంగా వినియోగించడం వల్ల పెద్ద ఎత్తున పంటలు పండాయన్నారు.సాగునీటిని పొదుపు క్రమంగా వాడటం వల్లే పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు.యాసంగి పంట సన్నరకాల వడ్లను బాయిల్డ్ రైస్‌గా మార్చేందుకు ప్రభుత్వం రైస్ మిల్లులో ప్రతిపాదనలు ఆమోదిస్తుందని అన్నారు.ఈ ప్రణాళిక అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోను చర్చిస్తామని తెలిపారు.నీటి పారుదల శాఖ పరిధిలో 1100 ఇంజనీర్లు, 1800 మంది లష్కర్లను నియమించామని అన్నారు. సాగునీటిపారుదల శాఖను పూర్తిగా రక్షణ చేశామని తెలిపారు.టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి శాఖను సమగ్రంగా ప్రక్షాళన చేశామని స్పష్టం చేశారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ అనుమతులు వచ్చేలా జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అందుకోసం అవసరమైన ఉన్నతాధికారులతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తమ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందని పేర్కొన్నారు.నారాయణపురం రిజర్వాయర్, కొండగట్టు ఎత్తిపోతల పథకం,కలికోట సూరమ్మ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలు ఉండవని మంత్రి తెలిపారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పారు.రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,కలెక్టర్లు మరో వారం రోజులపాటు కొనుగోలు పట్ల ప్రత్యేక శ్రద్ధ కొనసాగించాలని,జిల్లాలో అవసరమైన మేర ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు.ఎక్కడా లారీలు కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలులో జాప్యం జరగవద్దని లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వెంటవెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. భారతదేశంలో మొదటి సారిగా రాష్ట్రంలోనే 84% జనాభాకు ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు.దేశ చరిత్రలోనే విప్లవాత్మకమైన పథకమని సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా వల్ల రేషన్ అక్రమాలు గణనీయంగా తగ్గిపోతాయని, ప్రజలకు 100% ఆహార భద్రత లభిస్తుందని అన్నారు. భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పథకం అమలు కావడంలేదని మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు.మేడిగడ్డ ప్రాజెక్టు అంశంలో జ్యుడీషియల్ కమిషన్‌కు నాయకులు సహకరించాలని మంత్రి కోరారు.జ్యుడిషియల్ కమిషన్ నివేదిక ప్రకారం తప్పనిసరిగా చర్యలు ఉంటాయని అన్నారు.మీడియా మిత్రులకు ఎస్సారెస్పీ దగ్గర అందుబాటులో ఉన్న భూములు పంపిణీకి ఉన్న సమస్యలు పరిష్కరించి త్వరలోనే ఇంటి పట్టాలు కేటాయిస్తామని అన్నారు. కరీంనగర్ మీడియా మిత్రులు ఇండ్ల పట్టాల పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని,మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్‌తో చర్చించి త్వరలోనే పట్టాలు అందించే కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు.ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాలన దక్షత కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పంట మన తెలంగాణ రాష్ట్రంలో సాగు జరిగిందని, అదే స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలు కూడా చేశామని అన్నారు. ఎన్.డి.ఎస్.ఏ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు.అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం క్రింద 51 కోట్లు విడుదల చేశామని అన్నారు. తడిసిన ధాన్యం కూడా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు.అకాల వర్షాలతో రైతుల నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు.భూభారతి చట్టంతో పట్టాదారులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పట్టాదారులను భయభ్రాంతులకు గురి చేసి గతంలో పేరు మారిన పట్టాలు సైతం అసలైన అర్హులకు చేరాలని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు సర్వే నెంబర్, యాజమాన్యం,విస్తరణ,బౌండరి వివరాలు ఉండేలా అందిస్తామని అన్నారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని, పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు.జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు.ఆయా జిల్లాలో కలెక్టర్లు సమన్వయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాల ఎంపికలో నిబంధనలు పాటించాలని అర్హులైన పేదలకు మాత్రమే లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న జవాన్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (29) :** ఆపరేషన్ సింధూర్ దేశానికి అత్యంత కీలకమైన ఆర్మీ మిషన్. ఈ కీలక క్రమంలో భాగస్వామిగా ఉన్న జవాన్ ను 1993-94 పదవతరగతి మిత్ర బృందం ,చిన్న నాటి మిత్రులు సన్మానించారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు గ్రామ నివాసి జవాన్ తోట రమేష్ ఇటీవల సెలవుపై వచ్చిన సందర్భంగా గురువారం ఘనంగా సన్మానించారు, దేశ రక్షణలో ముందు వరుసలో ఉన్న జవాన్ ను రమేష్ జూనియర్ కమిషనర్ ఆఫీసర్ ఆపరేషన్, తనకున్న కార్గిల్ యుద్ధ అనుభవంతో,ఆపరేషన్ సింధూర్ లో తన ప్రాణాలను పణంగా పెట్టి విధిని నిర్వర్తించాడు. మట్టికి సేవ చేసిన మనబిడ్డను మెచ్చుకొని, సన్మానించారు వారి తల్లి భాగ్యలక్ష్మిని, భార్య తోట లత ను ఘనంగా సన్మానించారు. నా కొడుకు సింధూర్ ఆపరేషన్ లో పాల్గొన్నాడు అంటే ఆ గౌరవం ప్రతి తల్లి తండ్రికి రావాలి అని, దేశ ఆడ బిడ్డల నుదిటి బొట్టు తుడిచిన వారికి బుద్ధి చెప్పాడని మా నుదిటి బొట్టును ఘణంగా పెట్టాడని మాకు గర్వంగా ఉంది అని ఆయన భార్య తోట లత గారు భావోద్వేగంతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముక్కు శ్యాం సుందర్,రాగి రాజేంద్రప్రసాద్, పసునూరి వెంకటరాజశేఖర్ ,అక్కనపల్లి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు సన్నద్ధం...

**-ఖరీఫ్ పనుల్లో నిమగ్నమైన రైతులు**

**-దుక్కి దున్ని ఎరువులు చల్లె పనులలో బిజిబిజి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (29) :** రోహిణి కార్తె లో వర్షలు కురవటం తో ఖరీఫ్ సాగుకోసం అన్నదాత వ్యవసాయ క్షేత్రం లలో పనులు చేసుకునేందుకు ముదస్తు గానే సిద్ధం అవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షంతో అన్నదాత తన వ్యవసాయ క్షేత్రాలను చదును చేసి సేంద్రియ ఎరువు చల్లుకొనే పనులలో భాగంగా దుక్కిదున్ని విత్తనం విత్తేందుకు పెద్ద నాగల్లు, కల్టివేటర్ చేస్తున్నారు. ఖరీఫ్ సిజన్ వ్యవసాయం కోసం కావాల్సిన సామాగ్రిని సమకూర్చి ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసి వ్యవసాయ క్షేత్రంలో మొక్కజొన్న, పసుపు, కందులు,సోయ వేసేందుకు ఎడ్లసాయం, యంత్రల సాయంతో భూమిలో విత్తనాలు విత్తెదుకు ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు, తిమ్మాపూర్,తిమ్మపూర్ తండ,ఫకిర్ కోండాపూర్,యామాపూర్, వేములకుర్తి,బర్దిపూర్,ములరాంపూర్,ఎర్దండి, కొమటికొండాపూర్, కొజన్ కొత్తూర్,కేశాపూర్, వర్షకొండ, డబ్బ, అమ్మకపెట్,ఇబ్రహీంపట్నం, ఎర్రాపూర్ గ్రామల్లో అన్న దాతలు భుమిచదును,తదితర పనులలో బిజీగా ఉన్నారు. రోహిణి లో వర్షం రావటం తో ప్రస్తుత సవత్సరం ముందుగానే వ్యవసాయ పనులు ప్రారంభం చేసినట్లు పెర్కొన్నారు. జున్ లోవిత్తనాలు వేసి పంట పండిచేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నట్లు రైతులు పెర్కోన్నారు.

# ఒంటరి అనాథ వృద్ధురాలికి ఎమ్మెల్యే సంజయ్ చేయూత

**-జగిత్యాల వృద్ధాశ్రమానికి తరలింపు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (29) :** అసలే దిన స్థితి , కల్లు కనబడవు నా అనే వారు లేరు కుడు ,గుడు,నిడ లేని ఓ వృద్ధు రాలిని అక్కున్న చెర్చుకుని అదారం చుపి ఓ నిడకు చెర్చిన దిన గాద ఇది.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మాపూర్ గ్రామనికి చెందిన సింగశెట్టి లచ్చవ్వ గత 6 సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయింది.లచ్చవ్వ అనాధగా,కండ్లు కనపడని ఈమెకు నా అనే వారు ఎవరు లేక పూరి గుడిసెలో మగ్గుతుంది ఇంతకాలం ఆ అనాధ వృద్ధురాలిని ఆ పక్కనే వుండే తోపారపు సర్వయ్య-శారదా దంపతులు అన్నం పెట్టి యోగక్షేమాలు చూసారు. తిమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించడానికి వచ్చిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దృష్టి కి ఇబ్రహీంపట్నం మండల మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి ఆ వృద్ధురాలి దీన పరిస్థితిని వివరించగా ఆ అనాధ వృద్ధురాలి దీనావస్థను చూసి చలించిన ఎమ్మెల్యే సంజయ్ వెంటనే జిల్లా సంక్షేమ అధికారితో మాట్లాడి జగిత్యాల లోని వృద్ధుల అనాధాశ్రమనికి నాయకులు నోముల రంజిత్ రెడ్డి అనాథ వృద్ధురాలిని ఆశ్రమం కి గురువారం అప్పగించి పూర్తి వివరాలను ఎమ్మెల్యే సంజయ్ కి తెలిపారు. అనదకు అక్కున చేర్చుకున్న వారిని పలువురు అభినందించారు.

# ఎంపీ అర్వింద్ చొరవతో నవోదయ తరగతులు ప్రారంభం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 29 :** నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్, ఏట్టి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులను ఆదేశించారు. దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత మరియు తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు.జగిత్యాల జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి కోరుట్ల మండలం శివారులో గల సర్వేనెంబర్ 923 లో మరియు తాత్కాలిక వసతి కొరకు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టలో గలబీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ కాలేజ్ మరియు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కోరుట్ల శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత మరియు తాత్కాలిక భవనాల్లో రోడ్లు, నీరు విద్యుత్ మరియు టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి (కరీంనగర్) ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.కాగా నవోదయ విద్యా సంస్థను మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడం పట్ల జిల్లా ప్రజలు ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## టియుడబ్ల్యుజేహెచ్ 143 ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా బండారి శివ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మే 29 :** టి యు డబ్ల్యు జె హెచ్ 143 మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా బండారి సదాశివ కుమార్ నియామకమయ్యారు. ఈ ఎన్నిక తక్షణమే అమల్లోకి వస్తోందని ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా( టీఈఎంజేయు) జిల్లా అధ్యక్షులు దొమ్మటి అంజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల గోపి గౌడ్,మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేశ్ యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను పూర్తిస్థాయి లో నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యు జే హెచ్ 143 పట్టణ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి హరీష్, నాయిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి గుంతలను పూడ్చేసిన పోలీసులు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 29 :** గౌరవనీయులైన జగిత్యాల ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారి ప్రమాద నివారణ చర్యలలో భాగంగా ఆరపేట నుండి మెట్ పల్లి డిపో సర్కిల్ వరకు ఈ మధ్య కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నందున అలా ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను ఈ రోజు పూడ్చి వేయడం జరిగింది. గుంతలు ఆరేదాకా పోలీస్ నిలిచి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు స్థానిక ప్రజలు పోలీసులను ప్రశంసించారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 29 :** అర్హులందరికీ రేషన్కార్డులు జారీ చేయాలని కోరుతూ గురువారం మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ, సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. గురువారం ఆమె మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను రెండు మాసాల క్రితం సర్వే చేసి అర్హులను గుర్తించగా, వారికి ఇప్పటికీ రేషన్కార్డులు జారీకాలేదని, కేవలం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు జారీ అవుతున్నా యన్నారు. ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ రేషన్కార్డులు జారీ చేయాలని పేర్కొన్నారు.

## ప్రమాదకర గుంతలను పూడ్చిన పోలీసులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 29 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా గురువారం రోడ్డపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పోలీసులు పూడ్చి వేశారు. మెట్పల్లి పట్టణంలోని ఆరపేట నుండి డిపో సర్కిల్ రోడ్డుపై ఇటీవలే కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఎస్పీ ఆదేశాల మేరకు మెట్పల్లి పోలీసులు గుంతలను కాంక్రీట్తో పూడ్చివేయించారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**-తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 29 :** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని,తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి అన్నారు. గురువారం గత కొన్ని రోజుల కురుస్తున్న అకాల వర్షాలతో జగిత్యాల నియోజకవర్గంలోని బీర్పూర్ మండలంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు అరిగోస పడుతుంటే అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయి కన్నీళ్లు పెట్టుకుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వారిని ఆదుకోకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహం లేకున్నా రైతులు కష్టపడి పంట పండిస్తే సకాలంలో కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్, గర్షకుర్తి రమేష్, బండారి రవి, ప్రభాకర్ రెడ్డి, తాటి తిరుపతి ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి

**-లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర**
**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు విలేకరి, రాయికల్, మే 29 :** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ పట్టణ, మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని విద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంటలో ఇల్లు కడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తదనుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణ బిల్లులను అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికి తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాణి సాయి కుమార్, ఉదయ శ్రీ, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ ఎంపీటీసీలు నాగరాజు, రాజేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ శ్రీరాముల సత్య నారాయణ, మహేందర్, నాయకులు గంగారం, ప్రశాంత్ రావు, సోహెల్, శ్రీను, గంగాధర్, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# అల్లీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 29 :** జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల శాఖ పరిధిలోని రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో అనేక మంది ప్రజలు పాల్గొని వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు వివరించగా, అవసరమైన మందులు, టాబ్లెట్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ శిబిరం ద్వారా పేద ప్రజలకు వైద్య సహాయం అందించడమే కాకుండా, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం లోనూ మంచి ఫలితాలు సాధించాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల శాఖ అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ ఖాన్, రాయికల్ శాఖ అధ్యక్షులు షంషీర్ ఉల్ హక్, అలిపూర్ యూత్ సభ్యులు గ్రామస్థులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా జమాతే ఇస్లామీ హింద్ శాఖ వారు పిలవగానే ప్రజల సేవ చేయడానికి ముందుకు వచ్చిన డాక్టర్ శశికాంత్ రెడ్డి పిల్లల వైద్యాలు, డాక్టర్ వొడ్నాలా రజిత స్త్రీ వైద్య నిపుణురాలు, డాక్టర్ మిర్జా ఇనాయత్ బేగ్ దంత వైద్యులు, చింతా రమేష్ ఈ ఎన్ టి వైద్య నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాల లో పాల్గొనటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు తెలిపారు. ఇలియాస్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల మన్ననలు పొందిన జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు, అలీపూర్ యూత్ సభ్యులు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నయీం ఉద్దీన్, ఆరిఫ్ ఖాన్, డీసెంట్ టైప్ ఇన్స్టిట్యూట్ అధినేత మసూద్ అలీ, ముర్తుజా అలీ బేగ్, ఎంపీజే పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, అంజద్ అలీ,అల్లీపూర్ యూత్ ఫయాజ్, మాసూమ్ అలీ బేగ్, ఎం ఏ.వహీద్, ఇస్మాయిల్, ఏజాస్, నిహాల్ అహ్మద్ బేగ్, అషు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 29 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం టిపిటిఎఫ్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కొక్కుల రాంచంద్రం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, పెండింగ్ డీఏలను మంజూరు చేసి, పీఆర్సీని వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూద రాజేందర్, రఘుపతి, రాజయ్య, రాజి రెడ్డి, చంద్ర శేఖర్, భీమరాజు, రాజయ్య, రాజేష్, తిరుపతి, శ్రీనివాస్, రామకుమార్, లక్ష్మణ్, విఘ్నేష్, లచ్చయ్య, సుధాకర్, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 29 :** మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మండల, పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెట్ పల్లి మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 8,69,000 విలువగల చెక్కులను,మెట్ పల్లి పట్టానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు 5,85,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా. సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 29 :** మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు,సూపర్వైజర్లు, ఏఎన్ఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు వ్యాధి నిరోధక టీకాలు గర్భిణిలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయాలని సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకొని మందుల స్టోర్ గదిని పరిశీలించి స్టాక్ వివరాలు కార్డులను పరిశీలించారు. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించి ఫీవర్ సర్వే మరియు సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్

**-అంబేద్కర్‌నగర్లో తీరనున్న లోవోల్టేజీ సమస్య**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట **మే 29 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను గురువారం సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హారి వరస కృష్ణహారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్బంగా సెస్ ఏఈ పృద్వీధర్ గౌడ్ మాట్లాడుతూ చాలా కాలంగా అంబేద్కర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న లోవోల్టేజీ సమస్య ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవంతో తీరనుందన్నారు. 25 కెవిఏ విద్యుత్ట్రాన్స్ఫార్మర్ ద్వారా 300 ఇంటి మీటర్లకు లోవోల్టేజీ సమస్య లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. గ్రామ ప్రజా ప్రతినిధుల అంబేద్కర్ నగర్‌కు చెందిన విద్యుత్ వినియోగదారుల విజ్ఞప్తి మేరకు ఇక్కడ 100 కేవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అంబేద్కర్ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్‌బాయ్, పట్టణ అద్యక్షులు చెన్ని బాబు,మాజీ ఎంపిటిసి సభ్యులు ఎలగందుల అనసూయ నర్సింలు,మాజీ వార్డు సభ్యులు పందిళ్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిల్ల లింగం గౌడు,వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి,మెగి నరసయ్య, బుచ్చిలింగీ సంతోష్ గౌడ్ , పుల్లయ్య గారి తిరుపతి గౌడ్,అంతెర్పుల గోపాల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్, పిల్లి కిషన్ బందారపు బాల్ రెడ్డి , గుండాడి వెంకట్ రెడ్డి, నేవూరి వెంకట నర్సింహా రెడ్డి,ఎలగందుల బాబు, బాయికాడి రాజయ్య, ఏర్పుల హన్మయ్య , ఆంబేద్కర్ సంఘం అద్యక్షులు కర్రోల్ల ఏల్లయ్య, సాయిలు, బిపేట రాజ్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మేన్ లక్ష్మీరాజం, ప్రవీణ్ హెల్పర్లు వెంకటేష్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోవాలి

**-మంథని డి ఎల్ పి ఓ కొమ్మెర సతీష్**




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ **మే 29 :** ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందాసు జాగ్రత్తలు తీసుకోవాలి అని మందని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గురువారం మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మర సతీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని హెచ్చరించడం జరిగింది. వర్షాకాల దృష్ట్యా సీషనల్ వ్యాదుల ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయవలెనని, గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బందికి ఆదేశించనైనది. గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి సెగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శికి మల్టిపర్పస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు. వైకుంత ధామం,నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట,నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు. జూలపల్లి పంచాయతీ సమీపంలోని మంచినీటి వాటర్ ట్యాంకును పరిశీలించి,ట్యాంకును ఎప్పటికప్పుడూ శుబ్రపరచి క్లోరినేషన్ చేయవలసినదిగా ఆదేశించినారు. ఎస్ బి ఎంలో బాగంగా జూలపల్లి గ్రామంలో ప్రతి రోజు 20 మందికి తగ్గకుండా గ్రామ వాసులు ఎస్‌బిఎం-అకడమిక్ ట్రేనింగ్ ద్వారా సర్టిఫికెట్ పొందవలెనని పంచయాతీ కార్యదర్శికి ఆదేశించనైనది. తదుపరి సింగరేణి సంస్థ నుండి జూలపల్లి గ్రామ పంచా యతీకి రావలసిన ఇంటి పన్నులను సత్వరమే సింగరేణి అధికారులను పంచాయతీ కార్యదర్శి సంప్రదించి త్వరగా వసూలు చేయవలసినగా ఆదేశించనైనది. వారి వెంట పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంది

**-ఏసిపి వాసంశెట్టి మాధవి**
**-బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను వధ చేయకూడదు**



చురకలు విలేఖరి,హుజురాబాద్, **మే, 29 :** హుజురాబాద్ పట్టణంలో గురువారం రోజు ఇటీవల హుజురాబాద్ డివిజన్ ఏసిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన వాసం శెట్టి మాధవికు హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీల అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్. ఈ సందర్భంగా హుజరాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్లో శాంతి భద్రతలను ప్రతి ఒక్కరూ కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ అన్నా తమ్ముల్లాగా కలిసి మెలిసి ఉండాలి మరియు జూన్ 7వ తేదీ బక్రీద్ పండుగ ఉంది కనుక ఎవరు కూడా ఎట్టి పరిస్థితుల్లో ఆవులను వధ చేయకూడదు, ఆవులను ఎవరైనా సరఫరా చేసినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని, అలాంటి వ్యక్తులపై పోలీసు కేసు నమోదు చేయటం జరుగుతుందని హెచ్చరించారు. హుజురాబాద్ డివిజన్లో ఎవరు కూడా జూదం ఆడకూడదు, గంజాయి సరఫజేసిన ఎక్కడైనా అమ్మిన అలాంటి వారికి జైలు కటకటాలు లెక్కబెట్టటం తప్పదు అని హెచ్చరించారు. కల్తీ సారా కానీ గుడుంబాగాని ఎవరు కూడా అమ్మిన అమ్మినచో అలాంటి వ్యక్తులను పోలీసు కేసు నమోదు చేసి జైలుకు పంపించటం జరుగుతుందని ఉన్నారు హుజురాబాద్ డివిజన్లో అన్ని పండుగల కు అందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకోవాలి, రాబోయే ముస్లింలది బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు మేక పోతు గొర్రెపోతు దున్నపోతు ఇలాంటి దానినే కుర్బానీ ముస్లిం సోదరులు ఇవ్వాలని ముస్లిం సోదరులందరికీ ఏసిపి మాధవి విజ్ఞప్తి చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎవరైనా ఆవులను కొనుగోలు చేసిన ఆవులను ఎవరైనా కుర్బానీ కి వాడినచో కఠినమైన చర్యలు ఉంటాయి అలాంటి వ్యక్తులపై పోలీస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హుజురాబాద్ డివిజన్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. గతంలో హుజురాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పని చేసినప్పుడు హుజురాబాద్ ప్రజలు అన్ని రకాల శాంతి భద్రతలకు సహకరించేవారు ఇప్పుడు హుజురాబాద్ డివిజన్లో ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు సహకరించాలని అందరూ కలిసిమెలిసి ఉండాలి ఎలాంటి ఆవచన సంఘట నాలకు పాల్పడకూడదని, హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి కోరారు.

## నేడు రైతు వేదికల్లో కృషి సంకల్ప అభియాన్



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే **29 :** కమాన్ పూర్ మండలంలోని గుండారం, నాగారం రైతు వేదికల్లో కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9.30 లకు గుండారం రైతు వేదికలో, నాగారం రైతు వేదికలో, సిద్దిపల్లి గ్రామపంచాయతీ యందు వికసిత కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఖరీఫ్ సీజన్ కు రైతులను వ్యవసాయపరంగా సాంకేతిక సలహాలు సూచనలు అందించడం ఇట్టి కార్యక్రమంలో కెవికె కృషి విజ్ఞాన కేంద్రము రామగిరి , శాస్త్రవేత్తలు మరియు ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉద్యానవన శాఖలు ఇతర శాఖల అధికారులు పాల్గొనడం జరుగుతుంది. కావున రైతు సోదరులు పెద్ద సంఖ్యలో ఇట్టి కార్యక్రమానికి హాజరై సాంకేతిక సలహాలు సూచనలు విని రైతులు ఆచరించాలని కోరారు.

## నేడు వైనాల రాజు ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే **29 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కమాన్ పూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## సిబిఎస్ఇ పై ఏరియా జనరల్ మేనేజర్ సమీక్షా సమావేశము

**-ఆర్జీ -2 జిఎం : వెంకటయ్య**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే **29 :** సింగరేణి పాఠశాలలో వచ్చే నెల 12 వ తేదీన నిర్వహించే సిబిఎస్ఇ సెలబస్ ప్రారంభోత్సవ కార్యక్రమము, అడ్మిషన్స్ ప్రాసెస్ మరియు స్టాఫ్ రిక్రూట్మెంట్ సంబంధించిన విషయాల పైన ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తో ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్ మరియు ఏరియా ముఖ్య అధికారులు పాల్గొని సమీక్షా సమావేశము నిర్వహించారు. పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమము సంస్థ చైర్మన్ %౩% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరుగుతుండగా ఏర్పాట్లు, కల్పించవల్సిన వసతులు, ఇతరత్ర విషయాలపై ఏరియా ముఖ్య అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జయప్రదం చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, పాఠశాల కరెస్పాండెంట్ డిజిఎం (పర్సనల్) %౩% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురలీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, హెడ్‌మాస్టర్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ మే 29 :** నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అన్నారు.గురువారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద గుడిసె వాసుల సమావేశం సిపిఐ హనుమ కొండ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి హాజరై మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ఎ స్టాలిన్,జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని సదానందం, నాయకులు పోనుగోటి రాంగోపాల్ చారీ, కట్కూరి కృష్ణ,హరిక్రిష్ణ,మాలోత్ మంగ, నరేందర్,గుంటి రజిత,రానా, దామోదర్ గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అందనీ ద్రాక్షగా ఇందిరమ్మ ఇండ్లు..?

**- అర్హులకు వేటు అనర్హులకు చోటు**

**- ఇంటికి వెళ్లి మరీ కమిటీలు మంతనాలు జరిపారని అర్హుల ఆరోపణలు**

**- కమిటీకి చేతులు తడపనిదే పని అవ్వని పరిస్థితి అని గుసగుసలు**




**చురకలు విలేఖరీ, ముస్తాబాద్,మే 29 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీడగూడు లేని అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టగా ఇదివరకే దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల లిస్ట్ ఫస్ట్ కాపీ వచ్చిన విషయం విధితమే.అయితే దీన్నే అదునుగా చేసుకున్న సొంత పార్టీకి చెందిన కొందరు చోటా మోటా లీడర్లు ప్రభుత్వ ఆశయాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో జరిగింది. ఇందులో ముస్తాబాద్ పట్టణానికి చెందిన దాదాపు 500 మందికి పైగ ఇండ్లు మంజూరు కాగా,అందులో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు జరిగాయని, నిజమైన అర్హులు ఒకింత బాధకు గురయ్యారు.దీంతో కొంతమంది లీడర్లు ఎవరికివారే మేం చెప్పిందే వేదమని తాము సూచించిన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారని సదరు పేర్లు లిస్టులో వచ్చే విధంగా చేసి నిరుపేదల ఆశలపై నీళ్లు చల్లి పబ్బం గడుపుతు న్నట్లు సమాచారం.ఈ లీడర్లకు అన్ని సపర్యలు చేస్తూ అనుచరులుగా ఉంటున్న వ్యక్తులకే ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించినట్లుగా పట్టణంలో జోరుగా చర్చ సాగుతోంది.. ముఖ్యంగా పట్టణంలో సీనియర్ లీడర్‌లు అని చెప్పుకునే కొందరు నేతలు తమకు ఇష్టమొచ్చిన విధంగా లిస్ట్‌ను తయారు చేసినట్లుగా కొందరి స్థానికుల గుసగుసలు ఉన్నాయి .సీనియర్ లీడర్‌లు ఇదివరకే తన అనుచరుల పేరుతో ఎకరాల కొద్ది స్థలం ఉన్న బడా బాబుల పేర్లను రాసీ ఓ లిస్ట్ ను తయారుచేసి సంబంధిత అధికారులకు అందజేశానని తెలిపి.. మీ పేర్లే ఫైనల్,మీరు నిశ్చితంగా ఉండం డంటు తన అనుచరులకు 'అభయ హస్తాన్ని' ఇచ్చినట్లుగా పట్టణంలో ప్రచారం గట్టిగానే జరుగుతుంది.ఇది ఇలా ఉండగా సొంతింటి కలను నిజం చేసుకోవాలని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్న పట్టణంలోని ఎందరో నిరుపేద లబ్ధిదారులు కాస్త ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యుల తీరుతో గందర గోళానికి గురవుతున్నారు.కమిటీ సభ్యుల ఎన్నిక ఏకపక్షంగా జరిగిందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల పథక ప్రతిష్ట దిగజార్చేలా ఉం దంటూ కొందరు సొంత పార్టీ నేతలు విమర్శిస్తున్నారని గుసగుసలు వినపడు తున్నాయి.అంతేకాకుండా చోట మోట లీడర్లు ఓ లిస్టును తయారు చేసి పంపిస్తున్నట్టుగా చర్చలు జరిగాయని, ఇక ఇదే చోట,మోట లీడర్లు డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు ఖాయమని చెబుతున్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా డబ్బులు సమర్పిస్తేనే ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ ఈ బుడ్డ లీడర్లు కొత్త దందాకు తెరలేపారు. ఎకరాల కొద్ది పొలాలున్నా, ఇళ్ల స్థలాలున్నా, స్థానికంగా నే కాకుండా సిద్ధిపేట, దుబ్బాక లాంటి పట్టణాలలో ప్లాట్లు ఉన్నవారి పేర్లు కూడా జాబితాలో రావడం తో చూసిన జనాలు అవాక్కవుతున్నారు. ఇలాంటి వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా జాబితాలో పేరును ఖరారు చేయడంతో జనాలలో అధికార పార్టీ నాయకులపై నమ్మకాన్ని కోల్పోతున్నారు..దీంతో ముస్తాబాద్ లోని నిరుపేద కుటుంబాలు పైరవీలు చేయలేక, ఇందిరమ్మ ఇళ్ళ కోసం నిరీక్షిస్తున్న అసలైన లబ్ధిదారులు నిరాశతో వెనుతిరిగి పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల స్థలాలపై చొరవ తీసుకొని కొందరు కమిటీ సభ్యులపై చర్యలు తీసుకొని బడా బాబుల పేర్లు తొలగించి ముస్తాబాద్ పట్టణం లోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని,నీడ గూడు లేని నిరుపేదలు వేడుకుంటున్నారు.

# పుష్కర కమిటీ సభ్యునికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 29 :** కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి సభ్యుడు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన భూపల్లి రాజయ్యను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ కాలేశ్వరం ముక్తేశ్వరం సరస్వతి పుష్కరాలు భాగంగా కమాన్ పూర్ మండలానికి చెందిన బొంపల్లి రాజయ్య కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ గా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు దేవదాయ శాఖ వారు ఊపిరి రాజయ్యను నియమించారు. కాళేశ్వర దేవస్థానంలో గత 12 రోజులుగా సేవలందించి కమాన్ పూర్ కు రావడం జరిగింది కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ కమాన్ పూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్క రవి మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లు నల్లెల్లి శంకర్ కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్సాగౌడ్ మల్యాల మల్లేష్ తూన్ల రమేష్ సాన సురేష్ కోలేటి సురేష్ జంగపల్లి శ్రీనివాస్ రాజేష్ సతీష్ ఈ నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు యువ నాయకులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దుల శీను బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముగిసిన పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 29 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ముంచాయి.మొదటిరోజు అమ్మవారికి పాలకొరక వేయడం జరిగింది. రెండవ రోజు పెద్దమ్మ తల్లికి పంచామృతాలచే అభిషేకం నిర్వహించారు. అలాగే డప్పు చప్పుల మధ్య పెద్దమ్మ తల్లి జోగును గ్రామంలో ఊరేగించారు. పెద్దమ్మ తల్లి కథను కళాకారులు వివరించారు. బుధవారం సాయంత్రం అమ్మవారి బోనాలను పెద్ద ఎత్తున సుమారు 400 మంది మహిళలు ఊరేగింపుగా తీసుకువచ్చి పెద్దమ్మ ఆలయంలో పెద్దమ్మతల్లికి సమర్పించారు. గురువారం నాడు బలి కార్యక్రమం అనంతరం తమ తమ ఇండ్లలో వంటకాలు చేసుకొని తమ బంధువులతో విందును ఆరగించారు. కొలుపు ఉత్సవాలు గుండారంలో జరగడంతో గ్రామంలో రెండు రోజులపాటు పండగ వాతావరణం నెలకొంది. ఆనందాల మధ్య అమ్మ వారి కొలుపు ఉత్సవాలు ముగిసిపోయాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు గ్రామస్తులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రం కట్టుబడి ఉంది

**-వరి సహా 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు రైతులకు గుడ్ న్యూస్ లాంటిది**

**-బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 29 :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని , ఆ దిశలోనే 2014 నుండి పంటల మద్దతు ధరను గణనీయంగా పెంచుకుంటూ వస్తుందని, ప్రస్తుత ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడం , రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచడం రైతులకు గుడ్ న్యూస్ లాంటిదని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించిందని , క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచిరూ.2,369గా నిర్ణయించిందని తెలిపారు.2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ (ఎమ్ ఎస్ పి) కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని ఆమోదం తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపుతో పాటు జొన్నలు క్వింటా రూ. 328 ,సజ్జలు క్వింటా రూ.150,రాగులు క్వింటా రూ.596 మొక్కజొన్న క్వింటా రూ.175 ,కందిపప్పు క్వింటా రూ.450 పెసర్లు క్వింటా రూ.86 ,మినుములు క్వింటా రూ.400 ,వేరుసెనగ క్వింటా రూ.480 పొద్దుతిరుగు క్వింటా రూ.441 ,సోయాబీన్ క్వింటా రూ.436 ,కుసుములు క్వింటా రూ.579 ,ఒలిసెలు క్వింటా రూ.820 ,పత్తి క్వింటా రూ.589 లతో మద్దతు ధర పెరుగుదల జరిగిందన్నారు. సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు జరిగిందని పేర్కొన్నారు.

## మల్లాపూర్ తహసీల్దార్‌గా రమేశ్



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 29 :** మల్లాపూర్ మండల తహసీల్దార్ గా గుగ్గిల రమేశ్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ నిజామాబాద్ బదిలీ పై వెళ్లగా గురువారం తహసీల్దార్ గుగ్గిల రమేశ్ బాధ్యతలు స్వీకరించారు. కాగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్, కార్యాలయ సిబ్బంది తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు.

# వయోధికులకు టాస్కా ఆసరా

**చురకలు విలేకరి, కోరుట్ల, మే 29** : సీనియర్ సిటీజన్స్ కోసం తమ తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ చేశారు.గురువారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో వయోధికుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టంపై హరి ఆశోక్ కుమార్ వయోధికులకు,వివిధ సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సీనియర్ సిటీజేన్స్ పిలుపు పత్రికలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు.వయోవృద్ధులు తమను నిరాదరిస్తున్న కొడుకులపై కోరుట్ల డివిజన్ టాస్కా సంఘానికి ఫిర్యాదు చేసిన కేసుల్లో



కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ ముఖ్య అతిథిగా,ప్రధాన వక్తగా హాజరయ్యారు. .నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఆర్డీవో తీర్పును పాటించక పోతే 3 నుంచి 6 నెలల జైలు శిక్ష విధించే వీలుందన్నారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో ఆర్డీవో లు జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ లు వృద్ధుల కేసుల పరిష్కారం లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని పేర్కొన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్ అంటూ వయో వృద్ధులైన తల్లిదండ్రులకు అండగా ఉంటుందన్నారు.వయోవృద్ధుల చట్టం 2019లో చేసిన సవర ణలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించాలని, అందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సహకరిం చాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు, కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణలు, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దిన్,సంయుక్త కార్యదర్శులు రాజయ్య,నాయకులు రాజేశ్వర్, సాబితలి,శ్రీరాములు, కతలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపురెడ్డి, మేడిపల్లి కార్యదర్శి ఎండి.బురాణోద్దీన్, వివిధ మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆవులను వధించకండి.. చట్టాలను గౌరవించండి..!

**-వారసంతలో వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచాలి**
**-మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**



**చురకలు విలేకరి, కరీంనగర్, మే 29** : చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం బక్రీద్ సందర్భంగా ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధాన్ని ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా, ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వారసంతల్లో వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో సర్టిఫికెట్ల కోసం ఉంచాలని ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల జాతరను విజయవంతం చేద్దాం

**-జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి**
**-ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వాల్పోస్టర్ ఆవిష్కరణ**



**చురకలు విలేఖరి,సిరిసిల్ల,మే, 29** : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (H143) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు.వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల సభ కు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తల్లి రావాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు.తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను,ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ అల్లం నారాయణ లతో పాటు యావత్ తెలంగాణ జర్నలిస్టుల కృషి అని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జర్నలిస్టుల జాతరను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఆయాచితుల జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, జిల్లా రమేష్, దేవరాజ్, ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, కోడం గంగాధర్, హరీష్, విష్ణు, రాజేందర్, వెంకటేష్, ఇమ్రాన్, ఫహద్ పాషా, సల్మాన్, శ్యామ్, షోయబ్ లతోపాటు కార్యవర్గం సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## చెక్ పోస్టు వద్ద తనిఖీలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 29** : బక్రీద్ పండుగ నేపథ్యంలో పశుసంవర్ధక శాఖ,పోలీస్ శాఖ అధ్వర్యంలో మెట్‌పల్లి మండల గండిహనుమాన్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌ను గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్ సందర్శించి వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డా మనీషా మాట్లాడుతూ గోవధ అనేది చట్ట రీత్యా నేరం,అక్రమంగా గోవులను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అక్రమ గోవుల రవాణ వాహనాలు కనబడగానే వాటిని ఆపి100కి కాల్ చేసి, పోలీస్ వారికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇవ్వాలనీ తెలిపారు.పట్టుకున్న గోవులను పోలీసులు సురక్షితంగా రిజిస్టర్ అయిన గోశాల కు తరలించాలని, అలాగే అక్రమ రవాణ చేస్తు అమ్మినవారు,కొన్నవారి మీద కేసు నమోదు చేస్తామని ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని కోరారు.

## ఖాళీగా ఉన్న షాపులకు టెండర్ల ఆహ్వానం



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 29** : కోరుట్ల బస్టాండ్ లోని ఖాళీగా ఉన్న షాపుల కొరకు టెండర్ల ఆహ్వానిస్తుట్లు కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ  మాట్లాడుతూ కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి పట్టణ పరిసర గ్రామాల ప్రజలు, వర్తక, వాణిజ్య వ్యాపారవేత్తలు కోరుట్ల బస్ స్టాండ్ లో ఖాళీగా ఉన్న 5 షాపులు, కథలాపూర్ లో 2 షాపులు, మేడిపల్లిలో 01 షాపు ల కొరకు టెండర్ ఫారంలు కోరుట్ల డిపో మేనేజర్ ఆఫీసులో అందుబాటులో ఉన్నాయని, కావున ఆసక్తి గల అభ్యర్థులు కావలసిన షాప్ కొరకు టెండర్లలో పాల్గొనగలరని అలాగే మరిన్ని వివరాలకై కోరుట్ల డిపో మేనేజర్ ఆఫీస్ లో సంప్రదించగలరని డిపో మేనేజర్ తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 29** : సీజనల్ వ్యాధులపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ముందస్తూ చర్యలపై చర్చించారు. నీటి నిల్వలపై దృష్టి సారించి దోమలు వృద్ధి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రతి రోజు ఇంటింటి సర్వే చేయాలని సిబ్బంది సూచించారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి వాహిని, ఎంపీడీవో శశికుమార్, ఎంపీవో జగదీష్, సి హెచ్ ఓ రామ్మోహన్, హెచ్ఐవో వేణురావు పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి నుండి నిర్మల్ వయా డోంకల్ కొత్త రూట్




**చురకలు ప్రతినిధులు, మెట్ పల్లి ,మే 29** : మెట్‌పల్లి డిపో కు చెందిన బస్సు మెట్‌పల్లి నుండి నిర్మల్ వయా డోంకల్ కొత్త రూట్ మెట్‌పల్లి డిపో బస్సు ద్వారా కొత్త మార్గాన్ని ప్రారంభించడం మొదటి టికెట్ ఇద్దరు ప్రయాణికులకు జారీ చేయబడింది టి.ఆర్.వెంకటేష్ బిటి.రాజు(ప్రైవేట్ లాజిస్టిక్స్ వ్యవస్థాపకుడు) మరియు టి.వి.మణిదీపక్ (ప్రైవేట్ లాజిస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్) కొత్త రూట్ వేసినందుకు ప్రజలు సంతోషించారు.

# కంపెనీ సమాచారం కోసం బెదిరిస్తే కఠిన చర్యలు తప్పవు

## -సింగరేణి పీపీ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 29 :** కంపెనీ సమాచారం కోసం బెదిరించే వారిని లెక్క చేయవద్దు గోప్యత గల కంపెనీ డాక్యుమెంట్లను బయటి వారికి ఇస్తే కఠిన చర్యలు తప్పవని బెదిరింపులకు, ఒత్తిడికి గురి చేసే వారి సమాచారం యాజమాన్యానికి తెలియజేయాలని కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణి సంస్థకు సంబంధించిన గోప్యనీయ సమాచారాన్ని తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు కంపెనీ ఉద్యోగులని, అధికారులని బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురి చేస్తున్నట్లు తెలుస్తోందని,ఇటువంటివారు ఏ స్థాయిలో ఉన్న వారైనా లెక్క చేయాల్సిన అవసరంలేదని,కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని, కానీ డాక్యుమెంట్లను కానీ ఇతరులెవ్వరికీ ఇవ్వకూడదని సంస్థ డైరెక్టర్ పి పి మరియు పర్సనల్ గురువారం నాడు ఒక సర్క్యులర్ లో పేర్కొన్నారు.కీలకమైన శాఖల్లో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని, గోప్యత పాటించాలని ,బయటి వ్యక్తుల బెదిరింపులు లేదా ఒత్తిడులకు లోనై,కీలక సమాచారాలను, డాక్యుమెంట్లను ఇతరులకు అందజేయడం దుష్ప్రవర్తనగా భావించటం అవుతుందని హెచ్చరించారు.ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు.గోప్యత గల సమాచారం కోసం డిమాండ్చేస్తూ,ఒత్తిడి చేసే వ్యక్తుల సమాచారాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని,ఈ విధంగా ఫిర్యాదు చేసే వారి సమాచారం బయటకు వెల్లడి కాకుండా కంపెనీ జాగ్రత్త వహిస్తుందని, బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ హెచ్చరిక తర్వాత కూడా ఎవరైనా కంపెనీ యొక్క కీలకమైన, గోప్యనీయ సమాచారాన్ని బయటకు వెల్లడించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు.అలాగే కంపెనీలో వివిధ కింది శాఖల నుండి పై శాఖల వారికి పంపించే నోట్ ఫైల్స్, ముఖ్యమైన పత్రాలను అత్యవసర సందర్భంలో కంపెనీ మెయిల్ ద్వారా పంపించవచ్చని,కానీ వాట్సాప్ ద్వారా మాత్రం పంపించకూడదని మరొక సర్క్యులర్లో డైరెక్టర్ హెచ్చరించారు. వాట్సప్ ద్వారా పంపిస్తున్న సమాచారం ఇతరులకు లీక్ అయ్యే అవకాశం ఉంది.కాబట్టి దీనిని కంపెనీ నోట్ ఫైల్స్,సమాచార ఫైల్స్ పంపించడానికి వినియోగించవద్దని ఆయన ఆదేశించారు.

# లేక్ పోలీసు అవుట్ పోస్ట్ నూతన ఇంచార్జ్‌గా ఆర్.ఎస్సై రమేష్ నియామకం



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మే 29 :** కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ ప్రాంతంలో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన లేక్ పోలీసు అవుట్ పోస్ట్ ఇంచార్జ్ గా నూతనంగా ఆర్.ఎస్సై రమేష్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.లోయర్ మానేరు డ్యామ్ ప్రాంతం పర్యాటక కేంద్రంగా, స్థానికులకు విహార కేంద్రం గా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఇక్కడ ప్రజల భద్రతకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా చూసేందుకు లేక్ పోలీసు అవుట్ పోస్ట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.ఎస్సై రమేష్, ఈ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. డ్యామ్ పరిసర ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేసి, ప్రజలు సురక్షితంగా విహరించే వాతావరణాన్ని కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట నారాయణపూర్ పధిర అల్మాస్పూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తూ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పనిచేసిన వెంటనే ఇందిరమ్మ లబ్ధిదారులకు బిల్లులు వెంట వెంట అందించడం జరుగుతుందన్నారు పైలట్ ప్రాజెక్టు కింద గుండారం గ్రామంలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లను చేపట్టడం జరిగిందన్నారు ఇప్పటికే 8 మంది లబ్ధిదారులకు బేస్మెంటు లేవల్ కు లక్ష రూపాయలు చొప్పున లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు ఈ లబ్ధిదారులతో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు మాట్లాడించారు ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాగానే ఇంకా ఇల్లు కట్టుకుంటామని చాలామంది పేదవారు ముందుకు రావడం జరుగుతుందన్నారు ఇసుక సరఫరా పై ఎలాంటి ఇబ్బంది లేదని ట్రాక్టర్ యజమానులు ఇసుక సరఫరా లో అవకతవకలకు పాల్పడవద్దన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి. హౌసింగ్ ఏఈ చైతన్య పంచాయతీ కార్యదర్శి జాఫర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ నిమ్మ నారాయణరెడ్డి ఉప సర్పంచ్ మహేందర్ మల్లారెడ్డి పరుశరాములు రాజు మూర్తి వెంకటేష్ శ్రీకాంత్ రెడ్డి సోనవేణి రాజయ్య , డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, రఫీక్ శెట్టి పల్లి బాలయ్య, చెన్ని బాబు, పందిర్ల లింగం గౌడ్, గిరిధర్ రెడ్డి బండారి బాల్ రెడ్డి,అంతేర్పుల గోపాల్ సంతోష్ గౌడ్ , పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గంట బుచ్చా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రులకు సీపీ గౌష్ ఆలం స్వాగతం



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మే 29 :** కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లను,కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మర్యాదపూర్వకంగా స్వాగతించారు.ఈ సందర్భంగా, పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మంత్రులకు పుష్ప గుచ్చాలను అందించి, వారిని సాదరంగా ఆహ్వానించారు.



## సరస్వతి పుష్కర డైరెక్టర్‌ను
# సన్మానించిన లైన్స్ క్లబ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 29 :** రామగిరిమండలం సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాలేశ్వరం సరస్వతి పుష్కర డైరెక్టర్ కాటం సత్యం ఘనంగా గురువారం ఘనంగా సన్మానించారు. రామగిరి మండలం లైన్స్ క్లబ్ సెంటనారి కాలనీ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్బు సభ్యులు అందరూ కలిసి కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం ని ఘనంగా సన్మానించడం జరిగింది 12 రోజులు సరస్వతి పుష్కరాలు జరుగుతే అక్కడే ఉండి రామగిరి మండలంకు సంబంధించిన ప్రజలకు పార్టీలకతీతంగా వారికి సహాయ సహకారాలు అందించిన ఘనత కాటం సత్యమేవని మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి అన్నారు పార్టీలకతీతంగా లైన్స్ క్లబ్ సభ్యులందరం కలిసి కాటం సత్యం సన్మానించడం శుభ పరిణామం ప్రజల మననలు పొందడం ప్రజా నాయకుడు అలవాటు చేసుకోవాలి ఏ పదవి వచ్చినా కూడా కాటం సత్యం లాగా ప్రజల్లో ఉండాలని అందరూ కొనియాడారు అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్ డైరెక్టర్స్ బెల్లం శ్రీనివాస్ కళాధర్ రెడ్డి సురేష్ బాబు చారి నజీమ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుకు ఎంపికైన తాజుద్దీన్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 29 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన మహమ్మద్ తాజుద్దీన్ బాబా వివిధ రంగాలలో చేస్తున్న సేవలను గుర్తించి వసంతరా విజ్ఞాన వికాస మండలి వారు సేవారత్న స్ఫూర్తి అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఇతను కేవలం ఒక రంగంలోనే కాకుండా గత 18 సంవత్సరాల నుండి ప్రైవేట్ విద్యారంగంలో అధ్యాపకునిగా సేవలు అందిస్తూ అధ్యాపకుల సమస్యల పై పోరాడుతూ, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులను మరియు యువకులను చైతన్య పరచడం నిరాహార దీక్షలు



మరియు ఇతర కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం జరిగింది జాతీయ సేవా పథకం అధికారిగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ మంచి వాలంటీర్లను తయారు చేస్తూ న్యాయవాద వృత్తిలో న్యాయవాదిగా సామాజిక కార్యక్రమాలలో తన వంతు బాధ్యతగా రక్త దానాలు చేస్తూ వివిధ అంశాలపై చైతన్య పరుస్తూ యునైటెడ్ ఫోరం సమాచార హక్కు చట్టం రామగుండం కో కన్వీనర్ గా వీటితో పాటుగా రాజకీయాలలో కూడా చురుకుగా పాలుపంచుకుంటూ మైనార్టీ సమస్యలపై విద్యార్థుల సమస్యలకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం పలు కార్యక్రమాలు చేపడుతూ సామాజిక కార్యక్రమాలలో భాగంగా పేదపిల్లల పెళ్లిళ్లకు తోచినంత సహాయ సహకారాలు అందించడం మొక్కలు నాటడం మొదలైన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నందుకు గాను సేవారత్న స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా జ్యూరీ కమిటీ ప్రకటించడం జరిగింది. దేవీ లక్ష్మీ నరసయ్య అభినందించడం జరిగింది.

# పిఎం మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 29 :** ఖరీఫ్ సీజన్ లో పండించిన ధాన్యానికి కేంద్రం గిట్టుబాటు ధర కల్పించినందుకు మండల బిజెపి అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి స్థానిక పాత బస్టాండులో గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు నంది నరేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు బుగ్గారెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి, రావుల గాల్ రెడ్డి, చందుపట్ల రామ్ రెడ్డి, దాసరి గణేష్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.